GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శనివారం- ఫిబ్రవరి 03- 2024 పేజీలు : 3

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

## 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ



- కేసీఆర్‌కు గద్దర్ ఉసురు తగిలింది
- ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు
- ఎన్నికల ప్రచారసభ ప్రారంభంలో రేవంత్‌రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 2, ఆదిలాబాద్ :** జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూడు నెలల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీఎం అవుతారని కొందరు అంటున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కేసీఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా.. మంత్రి పదవి కూడా రాదన్నారు. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించాం. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటాం.

1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో అడవి బిడ్డలను పొట్టనపెట్టుకున్నారని కొందరు విమర్శించారు. ఇంద్రవెల్లి దారుణంపై నేను ఆనాడే క్షమాపణ చెప్పా. సీమాంధ్ర పాలకుల హయాంలో ఆ తప్పు జరిగింది. అప్పుడు జరిగిన తప్పులు సరిచేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను విధ్వంస రాష్ట్రంగా మార్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చింది. కేసీఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అడవిబిడ్డల గురించి ఆలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కేసీఆర్‌కు గద్దర్ ఉసురు తగిలింది. కోటి ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పి రూ.వేలకోట్లు దోచుకున్నారు అన్నారు.కేసీఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదు.. మేము 2 నెలల్లో ఎలా చేయగలం? 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుంటుందని హామీ ఇస్తున్నా. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ ప్రారంభిస్తారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్నీ అమలు చేస్తాం. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది. ఇప్పటికే రూ.7వేల ఉద్యోగాలు ఇచ్చాం. తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో, ఎవరు అభివృద్ధి పథంలో నడిపిస్తారో ప్రజలు ఆలోచించాలి. ఈ దేశంలో ఉన్నది రెండే కూటములు.. ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి. బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తే మోడీ దగ్గర తాకట్టుపెట్టి కేసీఆర్ గులాంగిరి చేస్తారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి" అని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రాజెక్టుల అప్పగింత తో తెలంగాణా కు తీవ్ర నష్టం

- హక్కులకు విఘాతం కలిగితే సహించేది లేదు
- కేంద్రం పునరాలోచించాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 2, న్యూఢిల్లీ:** కృష్ణా నదిపై ఉన్న రెండు కీలక ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్ లను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎంపీలు శుక్రవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో ఎంపీల బృందం కలిసింది. ఈ సందర్భంగా తమకున్న అభ్యంతరాలను తెలియజేస్తూ కేంద్ర మంత్రి కి లేఖను అందజేశారు. తెలంగాణా లోని ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ ప్రజల హక్కులకు , తెలంగాణా రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని, రాష్ట్ర రైతాంగానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.ఈ విషయమై పార్లమెంట్ లో చర్చకు లెవనెత్తుతామని చెప్పారు. వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి ని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్లో విచారణ పూర్తయ్యేవరకు ఇరు రాష్ట్రాలకు 50:50 పద్ధతిలో నీటి కేటాయింపులు ఉండేలా చూడాలని షెకావత్ ను కోరినట్లు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోరాడుతామని చెప్పారు. జనవరి 27న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణా ప్రాజక్టులను కృష్ణా వాటర్ మేనేజ్మెంట్ బోర్డు కు అప్పగించాలని తీసుకున్న నిర్ణయం తెలంగాణ ప్రజలకు అమోదయోగ్యం కాదని నామ పేర్కొన్నారు. కొన్ని న్యాయబద్ధ హక్కులు కోసం పట్టుబడుతున్న తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం తెలంగాణా ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించడానికి ఆపరేషనల్ ప్రోటోకాల్ ఖరారు చేయాలని, నీటి వాటాలు తేల్చాలని ఇప్పటికే తెలంగాణ కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు.విద్యుత్ ప్రాజక్టులను భౌగోళిక పద్ధతులు ద్వారా నియంత్రించాలని తెలంగాణా పట్టుబట్టిందని చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 264 టీఎంసీలు నీటిని సరఫరా చేసేందుకు శ్రీశైలం ప్రాజెక్ట మంజూరు చేయడం జరిగిందని, ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 830 అడుగులని పేర్కొన్నారు. దీని నుంచి సీడబ్ల్యూసీ ఆమోదించిన 34 టీఎంసీ మాత్రమే బయటి బేసిన్ కు మళ్లింపులకు పరిమితమై ఉండేలా కట్టడి చేయాలని కేంద్ర మంత్రి కి ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్లు నామ చెప్పారు. తాగునీటికి వినియోగిస్తున్న జలాలను 20 శాతంగానే పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.క్యారీ ఓవర్ స్టొరేజీ కి అవకాశం ఇవ్వాలని, తెలంగాణా కు కేటాయించిన నీటిని అదే సంవత్సరం కాకుండా తదుపరి సంవత్సరం లో వాడుకునే అవకాశం ఉండాలని కేంద్ర మంత్రి ని కోరినట్లు తెలిపారు. సీడబ్ల్యూసీ అనుమతి లేని పక్షంలో బయటి బేసిన్ కు జలాలు తరలించే ప్రాజెక్టులకు ఎట్టి పరిస్థితుల్లోను అనుమతులు ఇవ్వకూడదని కేంద్ర మంత్రి ని కోరినట్లు చెప్పారు. తెలంగాణ షరతులన్నింటికి ఒప్పుకుంటేనే , ఆపరేషన్ ప్రోటోకాల్ పూర్తి అయితేనే ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని బోర్డు సమావేశంలో స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఎన్ఎస్పీ డ్యామ్ పై సీఆర్పీఎఫ్ బలగాలు అవసరం లేదని కేంద్ర మంత్రి కి అందజేసిన లేఖలో పేర్కొన్నట్లు నామ వివరించారు. ఏపీఆర్ ఏ సెక్షన్ 87 ప్రకారం జల వివాదాల ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డులకు సంబంధించి భారత ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాజెక్టులపై కే ఆర్ ఎంబీ అధికార పరిధిని కలిగి ఉంటుందని, ఇంకా తెలుగు రాష్ట్రాల మధ్య వాటాల విభజన జరగలేదని , షరతులకు లోబడి ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని అన్నారు. తాము లేవనెత్తిన అంశాలను తీవ్రంగా పరిగణలోకి తీసుకుని, ఆలోచించాలని కేంద్ర మంత్రి కి స్పష్టం చేశామని కేశవరావు, నామ నాగేశ్వరరావు తెలిపారు.కేంద్ర మంత్రి ని కలిసిన బీఆర్ ఎస్ పార్టీ బృందంలో పార్టీ ఎంపీ లు జి. రంజిత్ రెడ్డి, బి. వెంకటేష్ నేత, బీ. లింగయ్య యాదవ్, ఆర్. సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## ఢిల్లీ వేదికగా
## వైఎస్ షర్మిల దీక్ష

- ప్రత్యేక హోదాపై వైసీపీ వైఖరి చెప్పాలని డిమాండ్
- ఏపీకి ఇచ్చిన ఒక్క హామీమోడీ నెరవేర్చలేదు

**టీ మీడియా, ఫిబ్రవరి 2.,ఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోరుతూ ఢిల్లీలో దీక్ష చేపట్టారు. ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి దీక్ష చేశారు. పదేళ్ల పాటు ప్రత్యేక హోదా కొనసాగిస్తామని తిరుపతి వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ హామీ నిలబెట్టుకోవాలన్నారు. విభజన చట్టంలోని హామీలను ఇప్పటి వరకు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు.అంతకు ముందు కేంద్ర హామీలపై విపక్షనేతల మద్దతను కోరుతూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఢిల్లీలో బిజీ బిజీగా గడిపారు. ఈ ఉదయం ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌ను కలిసి మద్దతు కోరారు. ఆ తర్వాత డీఎంకే ఎంపీ తిరుచ్చి శివతో భేటీ అయ్యారు. ప్రత్యేకహోదా, విభజన హామీలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలని షర్మిల కోరారు. ఏపీ విభజనతో రాష్ట్రానికి జరిగిన అన్యాయం, ప్రత్యేకహోదా, హామీల అంశాన్ని పార్లమెంట్ లో లేవనెత్తుతామన్నారు డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలన్నారు.దుగరాజపట్నం పోర్టు నిర్మిస్తామని, సీమాంధ్రను స్వర్ణాంధ్ర తీర్చుదిద్దుతామని ప్రధాని మోదీ హామి ఇచ్చారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని ఏపీ ప్రజల తరపున ప్రశ్నిస్తున్నానన్నారు. ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందన్న షర్మిలా, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాయమాటలు చెప్పి తప్పుంచుకుంటున్నారని ధ్వజమెత్తారు. చివరకు విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తూ మరోసారి ఏపీ ప్రజలకు ద్రోహం చేయాలని చూస్తున్నారు" అని షర్మిల విమర్శించారు.సీఎం జగన్ బీజేపీకి గులాంగిరి చేస్తున్నారని విమర్శించారు. ఏపీ ప్రజలను మోదీకి బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతోందన్న షర్మిల.. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పితే ద్రోహం చేసిన వారు అవుతారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అయినప్పటికీ అన్ని అంశాల్లో బీజేపీ సర్కార్‌కు వైసీపీ మద్దతు ప్రకటిస్తున్నారని ధ్వజమెత్తారు. మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో బయటపెట్టాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

- మంత్రి శ్రీధర్ బాబు మేలు మరచిపోలేం
- బాధిత కుటుంబసభ్యులు



**టీ మీడియా, ఫిబ్రవరి 2, మంథని :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మల్హార్‌రావు మండల కొండపేట గ్రామానికి చెందిన తంగేడ ప్రకాష్‌రావుకి 2,50,000 ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు.మంథని నియోజకవర్గం లోని మల్హార్ రావు మండల కొండపేట గ్రామానికి చెందిన తంగేడ ప్రకాష్ రావు కిడ్నీ సమస్యకి సంబంధించిన 2,50,000 ఎల్ ఓ సి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి తెలుపగా వెంటనే సీఎం అర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త వీరికి 2లక్షల 50 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు

- వంటశాలలకు ఎల్.జి పైపులైన్ ద్వారా గ్యాస్
- డయల్ యువర్ ఈవోలో ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి

2 లో

## మారణహోమం సృష్టిస్తాం..

- 6 చోట్ల బాంబులు అమర్చినట్లు మెసేజ్
- నిందితుడి కోసం పోలీసులు గాలింపు



**టీ మీడియా, ఫిబ్రవరి 2, ముంబై :**మహారాష్ట్రలోని ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు బెదిరింపు మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ అందిన వెంటనే అధికారుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని 6 చోట్ల బాంబులు అమర్చినట్లు ఈ సందేశంలో పేర్కొన్నారు గుర్తు తెలియని వ్యక్తులు. సందేశం అందిన తర్వాత భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. మెసేజ్ పంపిన వ్యక్తిని ముంబై పోలీసులు ట్రేస్ చేసేందుకు రంగంలోకి దిగారు.ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్‌లైన్ నంబర్‌లోని వాట్సాప్ నంబర్‌కు ఓ బెదిరింపు సందేశం వచ్చింది. ఈ విషయాన్నీ వెంటనే ట్రాఫిక్ పోలీసులు సిటీ పోలీసులకు, క్రైం బ్రాంచ్ ఏటీఎస్‌కు చెప్పారు. సమాచారం అందిన వెంటనే ముంబై పోలీసులు కొన్ని అనుమానాస్పద ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు. అయితే ఇప్పటి వరకూ ఎటువంటి అనుమాస్పద వస్తువులు లభించలేదు. ఈ వ్యవహారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అర్ధరాత్రి జాయింట్ సీపీ ఆదేశించారు. ఈ కాల్స్ పై నగర పోలీసులతో పాటు క్రైం బ్రాంచ్ కూడా దర్యాప్తు చేస్తోంది.

### నిందితుడి కోసం వెదుకుతున్న పోలీసులు

ఈ చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ముంబై పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఈ సందేశం పంపిన నంబర్‌పై నిఘా ఉంచారు. మొబైల్ లొకేషన్‌ను గుర్తించిన వెంటనే నిందితులను పట్టుకుంటామని చెప్పారు.



## నన్ను చంపేస్తారట

-పోలీసులకు వైఎస్ సునీత ఫిర్యాదు

**టీ మీడియా, ఫిబ్రవరి 2,హైదరాబాద్ :**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కూతురు సునీత తనకు ప్రాణహాని ఉందని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను చంపుతామంటూ ఫేస్ బుక్ వేదికగా బెదిరిస్తున్నారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. లేపేస్తాం అనే విధంగా పోస్టులు పెడుతున్నారని తెలిపారు. తనపై బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ, సునీత తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుల ఆధారంగా ఫిర్యాదు చేశారని చెప్పారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కష్టపడితే గెలుపు మనదే : హరీశ్‌రావు



**టీ మీడియా, ఫిబ్రవరి 2, యాదాద్రి భువనగిరి :** ఓటమి శాశ్వతం కాదు. గెలుపునకు నాంది. బీఆర్ఎస్‌కు ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శుక్రవారం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ఓడిపోయిన నియోజకవర్గం సభలో పట్టనంతమంది రావడం మన బలానికి చిహ్నం అన్నారు.ఎన్నికల హామీలను నిలబెట్టుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ప్రచారంలో అబద్ధాలు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీపై అధికారంలోకి వచ్చాక ప్రజల్లో అసహనం పెరిగిందన్నారు. రైతుబంధు పడడం లేదని, జెడ్పీ చైర్మన్‌గా బాధ్యతతో సందీప్ రెడ్డి అడిగితే ఆయనను పోలీసులతో బయటికి పంపించారని ఆరోపించారు. మరి ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఎందుకివ్వలేదో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడి పోరాడి సత్తా చూపిద్దామన్నారు. అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా మనం ప్రజల పక్షం ఉందామన్నారు.

# ఏపీ కానిస్టేబుళ్లు గంజాయి దందా



**టీ మీడియా, ఫిబ్రవరి 2,హైదరాబాద్:** హైదరాబాద్ లోని బాచుపల్లిలో శుక్రవారం తెల్లవారుజామున సంచలనం చోటుచేసుకుంది. గంజాయి స్మగ్లింగ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు బాలానగర్ పోలీసులకు పట్టుబడ్డారు. కారులో గంజాయి తరలిస్తూ అడ్డంగా దొరికిపోయారు. డబ్బు సంపాదనే లక్ష్యంగా డ్యూటీకి సెలవు పెట్టి మరీ గంజాయి దందాకు తెరలేపారు. ముందస్తు సమాచారం అందడంతో తెలంగాణ పోలీసులు తనిఖీ చేపట్టడంతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లిలో గంజాయి అమ్మేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారంటూ సమాచారం అందడంతో బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున వాహనాల తనిఖీ చేపట్టారు. దీంతో ఓ కారులో 22 కిలోల గంజాయి బయటపడింది. ఆ కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. విస్తుపోయే విషయం బయటపడింది. వారిద్దరూ ఏపీ పోలీస్ శాఖకు చెందిన వారని, కాకినాడలో ఒకరు హెడ్ కానిస్టేబుల్, మరొకరు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారని తేలింది. విధులకు సెలవు పెట్టి మరీ గంజాయి దందాకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి వారిద్దరినీ బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వివరించారు.

## పేటీఎం భరోసా.. సీఈవో ఏం చెప్పారంటే



**టీ మీడియా, ఫిబ్రవరి 2,హైదరాబాద్:** ఆర్బీఐ ఆంక్షలతో ఆందోళనలో ఉన్న పేటీఎం పేమెంట్ బ్యాంక్ కస్టమర్లకు సంస్థ యాజమాన్యం తాజాగా భరోసా కల్పించే ప్రయత్నం చేసింది. కస్టమర్ల డబ్బు తమ వద్ద భద్రంగా ఉందంటూ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. పేటీఎం పేమెంట్ బ్యాంకు నిబంధనలు ఉల్లంఘించినట్టు ఆర్బీఐ గుర్తించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మార్చి నెల నుంచి కొత్త కస్టమర్లను చేర్చుకోవద్దని పేటీఎం పేమెంట్స్ బ్యాంకును ఆర్బీఐ ఆదేశించింది. నగదు బదిలీ సేవలు, క్రెడిట్ ట్రాన్సాక్షన్స్‌ను కూడా నిలిపివేయాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో కస్టమర్ల సందేహాలను నివృత్తి చేసేందుకు సంస్థ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఫిబ్రవరి 29 తరువాత కస్టమర్లు తమ అకౌంట్లు, వాలెట్లలో డబ్బులు జమ చేసేందుకు అనుమతి ఉండదని పేర్కొంది. అయితే, కస్టమర్లు ఎప్పటిలాగే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చని స్పష్టం చేసింది. కస్టమర్ల డబ్బు తమ వద్ద భద్రంగా ఉందని, ఏ సహాయం కావాలన్నా తాము 24 గంటలు అందుబాటులో ఉంటామని పేర్కొంది. కొన్నాళ్లుగా నష్టాలు చవిచూస్తున్న పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంకుకు ఆర్బీఐ ఆదేశాలు శరాఘాతంగా మారాయి. ఆర్బీఐ ఆంక్షల తరువాత కంపెనీ షేర్ల విలువ దాదాపు 20 శాతం పతనమైంది. మార్కెట్ విలువలో ఏకంగా 1.2 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయాయి. ఈ పరిణామంతో సంస్థ వార్షిక ఆదాయంపై రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్ల మేర ప్రతికూల ప్రభావం పడొచ్చని పేటీఎం అంచనా వేస్తోంది. ఆర్బీఐ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపడుతున్నామని కూడా వెల్లడించింది. త్వరలో లాభాల బాట పడతామని ఆశాభావం వ్యక్తం చేసింది.

## 8న సెలవుగా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం..



**టీ మీడియా, ఫిబ్రవరి 2,హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 8వ తేదీన సెలవుగా ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఇది నిజంగానే గుడ్‌న్యూస్. ముస్లింల షబ్-ఇ-మెరాజ్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం రిలీజ్ చేసిన క్యాలెండర్‌లో ఫిబ్రవరి 8న షబ్-ఇ-మెరాజ్‌కి సెలవు ప్రకటించింది. అయితే ఇది సాధారణ సెలవు కాకుండా ఆప్షనల్ హాలిడేగా పేర్కొంది. అయితే.. షబ్-ఇ-మెరాజ్ ముస్లింలు పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఆ రోజున మసీదులను దీపాలతో అలంకరిస్తారు. రాత్రంతా జాగారం చేసి ప్రార్థనలు చేస్తారు. ఇస్రా, మేరాజ్ ల కథ వివరింపబడుతుంది. దీంతో ఫిబ్రవరి 8న సాధారణ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. ఆరోజున అన్ని విద్యాసంస్థలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించారు. అయితే.. ఫిబ్రవరిలో సాధారణ సెలవులు లేవు. సాధారణ పండుగలు జనవరి తరువాత మార్చిలోనే ఉన్నాయి.

## పోలీసుల ఆదుపులో పేకాటరాయుళ్లు



**టీ మీడియా,ఫిబ్రవరి 2, గోదావరిఖని :** సుందిళ్ల గ్రామంలో పేకాటస్థావరంపై గోదావరిఖని వన్, టూటౌన్ పోలీసు లు సంయుక్తంగా దాడి చేశారు.టూటౌన్ సీఐ ఎన్.ప్రసాద్ రావు వివరాల ప్రకారం.. సుందిళ్ల గ్రామంలో రహస్యంగా పేకాట ఆడు తున్నారన్న పక్కా సమాచారంతో గోదావ రిఖని ఏసీపీ తుల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గోదావరిఖని వన్టౌన్ సీఐ ఎస్.ప్ర మోద్రావు, టూటౌన్ సీఐ ఎన్.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఎస్సైలు సుగుణాకర్, వెంకటేశ్, మధుసూదన్ దాడిచేశారు. పేకాడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకుని, రూ.2,60, 320,10 సెల్ఫోన్లు, మూడు కార్లు, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ ఎన్.ప్రసాదావు వెల్లడించారు.

## వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



**టీ మీడియా, ఫిబ్రవరి 2, మహానంది:** జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ శివ నాగజ్యోతి పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత శిబిరం ప్రారంభించారు.

ఈ ఉచితం వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ దినేష్ రెడ్డి, డాక్టర్ మనోహర్ రెడ్డి, డాక్టర్ కృష్ణమోహన్ రెడ్డి, డాక్టర్ రేవతి ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య పరీక్షల పూర్తిగా ఉచితంగా నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ లింగన్న, పంచాయతీ కార్యదర్శులు ఇర్ఫాన్, శ్రీనివాసులు, సిహెచ్ఓ పెంచలమ్మ,వైద్య సిబ్బంది వెంకట లక్ష్మమ్మ, సుధాకర్ రెడ్డి, రాజేశ్వరి, రమేష్ బాబు, నారాయణ వెంగర్రెడ్డి, సచివాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్**

**టీ మీడియా, ఫిబ్రవరి 2, పెద్దపల్లి :** 2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ రెన్యువల్/ఫ్రెష్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మార్చ్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ ఎస్సి విద్యార్థిని, విద్యార్థులు అందరూ స్కాలర్షిప్ లు పొందుటకు వీలుగా విద్యార్థుల యెక్క వివరాలను వారి దరఖాస్తులలో సరిగా పరిశీలించి, %ఫ్త్జుూ:/వశ్రీఖఅ-స్త్రుఖువజూుం.ఎస్త్రస్త్ర.స్త్రశీఱ.ఱఅ% ఈ ఆన్లైన్ వెబ్ సైట్ లో పొందుపరచాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ తెలిపారు.



## టీటీడీ ట్రస్టులకు రూ. 21 లక్షలు విరాళం

**టీ మీడియా, ఫిబ్రవరి 2, తిరుమల:** టీటీడీలోని పలు ట్రస్టులకు శుక్రవారం రూ.21 లక్షలు విరాళంగా అందింది.ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీబీసీ ట్రస్టుకు రూ.11 లక్షలు, భువనేశ్వర్ కు చెందిన శివం కాండెన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు ఆ సంస్థల ప్రతినిధి తిరుపతికి చెందిన శ్రీ వై.రాఘవేంద్ర విరాళం డిడిలను తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం నాడు టీటీడీ ఈవో శ్రీ ఏవి.ధర్మారెడ్డికి అందజేశారు.

# భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు

**- వంటశాలలకు ఎల్.జి పైపులైన్ ద్వారా గ్యాస్**

**-డయల్ యువర్ ఈవోలో ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 2, తిరుమల:** శ్రీవారి దర్శనానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు టెండర్ల ప్రక్రియను నిలిపివేసి, మిల్లర్ల ద్వారా నాణ్యమైన బియ్యం సేకరించి అన్నప్రసాదాలు అందిస్తున్నామని టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు టీటీడీ వంటశాలలు, హెూటళ్లు, స్థానికులకు ఎల్.జి పైపులైన్ ద్వారా గ్యాస్ అందించేందుకు బోర్డు సమావేశంలో చర్చించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఈవో భక్తులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**సాయి చరణ్ - నల్గొండ**

**ప్రశ్న : దర్శన టికెట్ బుక్ చేసుకున్నాము గదులు ఆన్లైన్లో దొరకడం లేదు.**

ఈవో : తిరుమలలో 7500 గదులు మాత్రమే ఉన్నాయి. ఇందులో 50 శాతం గదులు ఆన్లైన్లో అడ్వాన్స్ బుకింగ్ లో కేటాయిస్తున్నాం. ఆన్లైన్లో గదులు దొరకని భక్తులు తిరుమలలో సిఆర్వోలో నమోదు చేసుకుని గదులు పొందవచ్చు. తిరుపతిలో కూడా గదులు పొందే అవకాశం ఉంది.

**అప్పారావు, మనోహర్ - క్రిష్ణగిరి**

**ప్రశ్న : శ్రీవారి సేవ ఆన్లైన్లో దొరకడం లేదు. ఆఫ్ లైన్లో ఇవ్వండి.**

ఈవో : ఆఫ్ లైన్లో శ్రీవారి సేవ ఇస్తుండడం వల్ల దళారుల బెడద ఎక్కువగా ఉంది. ఈ కారణంగా ఆన్లైన్ లో పూర్తి కోటా కేటాయిస్తున్నాం.

**సునీల్ - సూర్యాపేట**

**ప్రశ్న : శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులు టోకెన్లు తీసుకుని తిరిగి రోడ్డు మార్గంలో తిరుమలకు వెళ్తున్నారు.**

ఈవో : చాలామంది భక్తులు టోకెన్ల కోసమే నడక మార్గాల్లో తిరుమలకు వస్తున్నారు. ఇటీవల చిరుత దాడి జరిగిన సంఘటనలు మీకు తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతిలోనే టోకెన్లు జారీ చేస్తున్నాం. వీటిని పొందిన భక్తులు మొక్కులున్నవారు నడిచి రావచ్చు. మొక్కులు లేనివారు రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకోవచ్చు.

**జనార్ధన్ - బెంగళూరు**

**ప్రశ్న : పంచగవ్య ఉత్పత్తులను ఆన్లైన్లో అందుబాటులో ఉంచండి.**

ఈవో : ఇదివరకే ఆన్లైన్లో అందుబాటులో ఉంచడం జరిగింది. మీకు ఫోన్ చేసి మరింత సమాచారం తెలియజేస్తాం.

**మహాలక్ష్మి - వైజాగ్**

**ప్రశ్న : కార్తీక మాసంలో రుద్రాభిషేకం చాలా బాగా చేశారు. ప్రతినెలా ఈ కార్యక్రమం నిర్వహించండి.**

ఈవో : పండిత మండలి సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రతినెలా రుద్రాభిషేకం నిర్వహించేందుకు ప్రయత్నిస్తాం.

**అమరశంకర్ - విజయవాడ**

**ప్రశ్న : ఆంగప్రదక్షిణ టికెట్లు మూడు నెలల ముందు ఆన్లైన్లో ఇస్తున్నారు. చాలామందికి దొరకడం లేదు. ఆఫ్ లైన్లో కొన్ని టికెట్లు ఇవ్వండి.**

ఈవో : ఆఫ్ లైన్లో ఇవ్వడం ద్వారా భక్తులు క్యూలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ మంది భక్తుల కోరిక మేరకే ఆన్లైన్లో ఈ టికెట్లు కేటాయిస్తున్నాం ఈ విధానం చక్కగా ఉంది.

**7. అప్పన్న - వైజాగ్**

**ప్రశ్న : టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తుంటే చాలా సమస్యలు పరిష్కారం కావడం లేదు. మెయిల్ పెట్టే అవకాశం ఉందా. తిరుమలలో ప్రైవేట్ హెూటళ్ల నిర్వాహకులు బయటే స్టౌ పెట్టి వంట చేస్తున్నారు, ఇది ప్రమాదకరం.**

ఈవో : టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా చాలామంది భక్తులకు సమాచారం తెలియజేస్తున్నాం. ఈ-మెయిల్ ద్వారా కూడా భక్తులు సమాచారం తెలుసుకోవచ్చు. తిరుమలలోని టీటీడీ ఆధ్వర్యంలో గల అన్ని వంటశాలలు, మఠాలు, ప్రైవేట్ హెూటళ్లకు ఎల్.జి విధానం ద్వారా పైపులైన్ ద్వారా గ్యాస్ అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ విషయాన్ని వచ్చే బోర్డు సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం.

**శ్రీకాంత్ - తెలంగాణ**

**ప్రశ్న : సీనియర్ సిటిజన్ దర్శన టికెట్ బుకింగ్ లో సాంకేతిక సమస్య తలెత్తింది.**

ఈవో : మీకు ఫోన్ చేసి తిరిగి దర్శనం కల్పించే ప్రయత్నం చేస్తాం.

**శ్రీనివాసరావు - విజయవాడ**

**ప్రశ్న : తిరుమలలో ప్రైవేట్ వాహనాలు అతివేగంగా వెళుతున్నాయి. స్పీడ్ లిమిట్ పెట్టండి.**

ఈవో : ఈ విషయాన్ని విజిలెన్స్, పోలీసు అధికారులు దృష్టికి తీసుకెళ్లి ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇప్పిస్తాం.

**హుస్సేన్ బాషా - నాయుడుపేట**

**ప్రశ్న : ముస్లిం భక్తులు శ్రీవారి సేవకు రావాలనుకుంటున్నారు. అవకాశం ఇప్పించండి.**

ఈవో : ముస్లిం భక్తులు శ్రీవారి సేవకు రావాలని కోరడం చాలా సంతోషకరం. ముస్లిం భక్తులు చాలామంది శ్రీవారిని దర్శించుకుంటున్నారు. పలువురు ముస్లిం భక్తులు స్వామివారిపై అచంచలమైన భక్తి విశ్వాసాలతో అనేక విరాళాలు కూడా సమర్పించారు. వీటిలో స్వామివారికి స్వర్ణ పుష్పాలు, కాసులమాల వంటివి ఉన్నవి. మీ విజ్ఞప్తిపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తాం.

**ఆనంద్ - కర్ణాటక**

**ప్రశ్న : శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు క్యూలైన్లలో ఎండకు, వానకు, చలికి ఇబ్బందులు పడుతున్నారు. మరో కాంప్లెక్స్ నిర్మించండి.**

ఈవో : భక్తులు ఎక్కువ సమయం క్యూలైన్లలో వేచి ఉండకుండా చేసేందుకుగాను టైం స్లాట్ విధానాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రస్తుతం తిరుపతిలో రోజుకు 25 వేల టైం స్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నాం. భక్తులు వేచి ఉండేందుకు శిలాతోరణం వరకు గల క్యూ లైన్లో ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర వసతులు కల్పించి రూ.15 కోట్లతో ఆధునీకరిస్తున్నాం.

**శ్రీకాంత్ - మంచిర్యాల**

**ప్రశ్న : మేల్ చాట్ వస్త్రం పొందే అవకాశం ఉందా. పారిశుధ్యం అక్కడక్కడా లోపించింది.**

ఈవో : శుక్రవారం అభిషేకం నాడు మేల్ చాట్ వస్త్రం సేవ ఉంటుంది. అడ్వాన్స్ బుకింగ్ పోను విచక్షణ కోటాలో ఐదు టికెట్లు మాత్రమే ఉంటాయి. వీటిని ప్రాధాన్యత ప్రకారం కేటాయించడం జరుగుతుంది. తిరుమలలో ఎలక్ట్రానిక్ డిప్ లో కూడా అభిషేకం టికెట్లు పొందే అవకాశం ఉంది. తిరుమలలో పరిశుభ్రత లోపించకుండా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం.

**శర్మ - విశాఖపట్నం**

**ప్రశ్న : టీటీడీ సాహిత్యం, పురాణాల పుస్తకాలు లభించడం లేదు.**

ఈవో : టీటీడీ పుస్తక ప్రచురణ అఖండంగా సాగుతోంది. సమాజానికి ఉపయోగపడే పుస్తకాల ప్రచురణకు టీటీడీ సహకరిస్తుంది.

**వెంకటరమణ - నెల్లూరు**

**ప్రశ్న : తిరుమల శ్రీవారి దర్శనం త్వరగా జరిగింది. లడ్డు కౌంటర్ వద్ద చాలా ఆలస్యం అవుతుంది. కౌంటర్లు మూసివేస్తున్నారు.**

ఈవో : భక్తులకు త్వరగా లడ్డూ ప్రసాదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం.

**హిమకర్ - విజయవాడ**

**ప్రశ్న : ఎస్వీబిసిలో కార్యక్రమాలు చాలా బాగున్నాయి. శ్రీవారి సేవలు, ఉత్సవాల సమయంలో కార్యక్రమాల మార్పు సమయాన్ని ముందుగా తెలియజేయండి. అదేవిధంగా ధర్మసందేహాలు స్లాట్ ఏర్పాటు చేయండి.**

ఈవో : టీటీడీ ఉత్సవాలు ఉన్న సమయంలో 24 గంటల ముందుగా సమయం మార్పును తెలియజేస్తాం. టీటీడీలోని ప్రముఖ పండితులతో ధర్మసందేహాలపై ఎస్వీబిసిలో స్లాట్ ఏర్పాటు చేస్తాం.

**లక్ష్మి - హైదరాబాద్**

**ప్రశ్న : వయో వృద్ధులకు పర్వదినాల్లో దర్శనం కల్పించండి.**

ఈవో : బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి పర్వదినాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది కావున ఆ సమయంలో వయోవృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లిదండ్రులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అయినా పరిశీలిస్తాం

**సుభాష్ - హిందూపురం**

**ప్రశ్న : మూడు నెలల ముందుగా అడ్వాన్స్ బుకింగ్‌లో రూ. 300- టికెట్లు విడుదల చేస్తున్నారు. ఒక నెల ముందుగా విడుదల చేస్తే బాగుంటుంది.**

ఈవో : భక్తుల కోరిక మేరకు మూడు నెలలు ముందుగా దర్శనం, ఆర్జిత సేవలు, వసతి విడుదల చేస్తున్నాం. తద్వారా భక్తులు రవాణా, సెలవులు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

**బసవరాజు - హిందూపురం**

**ప్రశ్న : స్వామివారిని దగ్గరగా దర్శించుకోవాలని ఉంది. లడ్డు, వడ కౌంటర్ల వద్ద టీటీడీ ఉద్యోగులు భక్తుల లైన్లో వచ్చి ఉద్యోగస్తులమని చెప్పి ఇబ్బంది పెడుతున్నారు.**

ఈవో : లక్కీ డిప్ ద్వారా శ్రీవారి సేవలు ముందస్తుగా పొందవచ్చు. విఐపిల సిఫారస్సు లేఖల ద్వారా పొందవచ్చు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆన్లైన్లో, ఆఫ్‌లైన్‌లోను బ్రేక్ దర్శనం పొందవచ్చు. రూ.10 లక్షల కంటే ఎక్కువ విరాళం ఇచ్చిన వారికి సంవత్సరంలో మూడు సార్లు కుటుంబంతో సహా బ్రేక్ దర్శనం చేసుకునే అవకాశం టీటీడీ కల్పిస్తోంది.

**దుర్గారావు విజయవాడ**

**ప్రశ్న : ఎస్ఎస్‌డి టోకెన్లతో స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్ లో వేచి ఉన్నప్పుడు కళ్ళు తిరిగి పడిపోయాను. అక్కడ ఉన్న ప్రథమ చికిత్స కేంద్రంలో చికిత్స అందించారు. స్వామివారి దర్శనం చేసుకోలేదు, కానీ లడ్డూలు అడిగితే ఇవ్వలేదు.**

ఈవో : టైమ్స్ స్లాట్ ద్వారా రెండు గంటల్లో దర్శనం అయిపోతుంది. టీటీడీ ప్రథమ చికిత్స కేంద్రంలో మీకు మంచి సేవలందించారని మీరు తెలుపుతున్నారు. కావున మా వైద్య విభాగం బాగుంది. మా అధికారులు మీతో మాట్లాడి దర్శనం కల్పిస్తారు.

**రంగనాథన్ - పాండిచ్చేరి**

**ప్రశ్న : నేను వయోవృద్ధుడిని, ఎన్ని సార్లు ప్రయత్నించిన శ్రీవారి కల్యాణం టికెట్లు ఆన్‌లైన్ లో దొరకడం లేదు.**

ఈవో : శ్రీవారి కల్యాణం టికెట్లు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. ఒక రోజు ముందు తిరుమలలో లక్కీ డిప్ ద్వారా పొందవచ్చు. మా అధికారులు మీతో మాట్లాడి దర్శనం కల్పిస్తారు.

# ఎమ్మెల్యే పార్టీలో ఉండేనా.? మారేనా..?

**-ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి గై రాజర్**

**-కొత్త ప్రభాకర్ రెడ్డి పై కొత్త చర్చ**



**టీ మీడియా, ఫిబ్రవరి 2, హైదరాబాద్:** తెలంగాన రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు చర్చ అంత ఆ ఎమ్మెల్యే గురించే..! గత కొద్ది రోజులుగా అతను ఏం చేసిన వార్తే అవుతుందట..! ఇక ఆయన సొంత జిల్లాలోని నేతలకు ఆ ఎమ్మెల్యే పై పలు అనుమానాలు మొదలు అవుతున్నాయట.. ఈ మధ్య ఆయన వ్యవహార శైలిలో కొంత మార్పు కన్పిస్తుండటంతో కార్యకర్తలే షాక్ అవుతున్నారట. ఆ మార్పు దేనికో అర్థంకాక ఆ జిల్లాలోని ఆయనను నమ్ముకొని ఉన్న నేతలు గందరగోళానికి గురి అవుతున్నారు. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే..?గత కొద్ది రోజులుగా నిత్యం వార్తల్లో ఉంటున్నరు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.. ఆయన ఏం చేసినా, చేయకపోయినా ఇటీవలి కాలంలో నిత్యం వార్తల్లో ఉంటున్నాడు. మొన్నటికి మొన్న ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ముగ్గురు ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినప్పటి నుండి ఈయన పైన పెద్ద చర్చే నడుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాజీ మంత్రి హరీష్ రావుకు అత్యంతసన్నిహితంగా ఉండే కొత్త ప్రభాకర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మరో ముగ్గురు ఎమ్మెల్యేలతో కలిసి కలవడం పెద్ద సెన్సేషనల్ అయ్యింది.ఇప్పుడు ఇప్పుడే ఆ విషయం మరిచిపోతున్న తరుణంలో, కొత్త ప్రభాకర్ రెడ్డి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాకపోవడంతో మళ్ళీ ఆయన పై ఇటు బీఆర్ఎస్ పార్టీతో పాటు బయట కూడా మళ్ళీ చర్చ మొదలైంది. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కానీ అందులో ఒక్క కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రమే కేసీఆర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కాలేదు. తన నియోజకవర్గ పరిధిలో ఏమైనా ముఖ్యమైన కార్యక్రమాలు ఉండి ఈ కార్యక్రమానికి హాజరు కాలేదా అంటే.. అదేం లేదంటున్నారు పార్టీ నేతలు. ఫిబ్రవరి 1వ తేదీన మొత్తం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్ లోనే ఉన్నాడట.హైదరాబాద్ లో ఉండి కూడా కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఎందుకు హాజరు కాలేదు అనేది ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మారుతాడని, కాంగ్రెస్ పార్టీలో చేరుతారని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారట..అందుకే ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశాడని, తనతో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలను తీసుకెళ్లాడని ప్రచారం చేస్తున్నారట. సీఎం రేవంత్ రెడ్డిని కలవడానికి కొత్త ప్రభాకర్ రెడ్డే అపాయింట్మెంట్ తీసుకున్నాడని, ఆ విషయం బీఆర్ఎస్ పార్టీ పెద్దలకు కూడా తెలియదు అని, కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యతిరేక వర్గం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా ప్రచారం చేస్తున్నారట.త్వరలోనే కారు పార్టీ నుండి, హస్తం పార్టీలోకి మారుతాడనే ఒక ప్రచారం జోరుగా జరుగుతున్న సమయంలో, కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమానిక కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరు కాకపోవడం అనేది ఇప్పుడు అందరిని ఆలోచనలో పడేసిందట. కొత్త ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే కావలనేది చాలా రోజుల కల. అతను మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ నుండి రెండు సార్లు గెలిచాడు. ఎంపీగా ఉన్నప్పటి నుండి ఎమ్మెల్యే కావలనేది ఆయన కల. అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే టికెట్‌ను కొత్త ప్రభాకర్ రెడ్డి ఇచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావుకు అత్యంత నమ్మకస్తుడుగా పేరు ఉంది. ఎన్నికల ప్రచారంలో కూడా ప్రభాకర్ రెడ్డిపై కత్తి దాడి జరిగినప్పుడు ఆయనను ఆసుపత్రిలో చేర్పించి, ప్రచార బాధ్యతను మొత్తం చూసుకుంది కూడా హరీష్ రావునట.బీఆర్ఎస్ పార్టీలో కూడా కొత్త ప్రభాకర్ రెడ్డికి మంచి పేరే ఉందని, ప్రభాకర్ రెడ్డి పార్టీ మారుతాడనే జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ పార్టీ కొట్టి పారేస్తుందట. హరీష్ రావుని కాదని కొత్త ప్రభాకర్ రెడ్డి అలాంటి నిర్ణయం తీసుకోరని బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు గట్టి నమ్మకంతో ఉన్నారట. దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం, పార్టీ అధికారం కోల్పోవడం ఎమ్మెల్యేకు సరైన ప్రోటోకాల్ ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి కలిశాడని చెబుతున్నా.. ఇటీవలి కాలంలోకొత్తప్రభాకర్ రెడ్డి వ్యవహార శైలి మాత్రం కొంత ఎవరికి అంతు చిక్కడం లేదని, కేసీఆర్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఎందుకు హాజరుకాలేదు..? పార్టీకి చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడంపై కేసీఆర్ ఏమైనా మందలించి ఉంటాడా..? లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన తర్వాత కేసీఆర్‌ను కలిసే ధైర్యం చేయలేక పోతున్నాడా? ఇలా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సంక్షేమం సాధ్యం



**టీ మీడియా, ఫిబ్రవరి 2, మహానంది:** తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబుతోనే బీసీల అభివృద్ధి సంక్షేమం సాధ్యం అని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మౌలాలి దర్గా వద్ద టిడిపి నాయకురాలు కొండారెడ్డి శశికళ, మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని,బీసీల ఆత్మగౌరవం కాపాడేందుకు బీసీ రక్షణ చట్టం తెస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తెలిపారు. ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడని, చంద్రబాబు ప్రభుత్వ హయాంలో బీసీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాయని,బీసీ సోదరులంతా ఐక్యంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేవిధంగా కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, టిడిపి నాయకులు ఉల్లి మధు, సర్పంచ్ అస్లాం భాష, క్రాంతి కుమార్ యాదవ్, మహేశ్వర రెడ్డి, నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, జనసేన నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెస్లాపూర్‌లో సీఎం రేవంత్

### నాగోబాకు గిరిజన సాంప్రదాయంలో పూజలు



**టీ మీడియా, ఫిబ్రవరి 2,ఆదిలాబాద్ బ్యూరో:** సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్ ఆదివాసీల ఇలవేల్పు నాగోబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఇన్‌చార్జి మంత్రి సీతక్క, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉన్నారు. నాగోబా ఆలయం కమిటీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం.. మెస్రం వంశీయులు, మహిళా సంఘాలతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు.

**13 కోట్లతో రహదారి నిర్మాణానికి శ్రీకారం..**

ముట్నూ ర్ నుండి కేశ్లాపూర్ కు 13 కోట్లతో రహదారి పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఆదివాసీల సంస్కృతి గొప్పదని వారి సంస్కృతి సాంప్రదాయాలు పరీర క్షిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రోడ్ షో ద్వారా ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి నివాళులర్పించారు. తెలంగాణ పునర్నర్మాణ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఇంద్రవెల్లి ఆదివాసి అమరవీరుల కుటుంబాలను కలుసుకొని వారికి పరిహారం అందించారు.

## విద్యా రత్న అవార్డుకు ఎంపికైన శ్రీ పురం వెంకట మాధవరావు



**టీ మీడియా, ఫిబ్రవరి 2, గోదావరిఖని :** జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ (జెసిఐ) అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా మన రామగుండం మండలం న్యూ మారేడుపాక లోని శాతవాహన విద్యా సంస్థల వ్యవస్థాపకులు వెంకట మాధవరావు గత 40 సంవత్సరాలుగా విద్యా రంగంలో ఉంటు ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్దినందుకు గాను వీరిని( ఔట్ స్టాండింగ్ విద్యా రత్న అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా అవార్డు కో ఆర్డినేటర్ భూపెల్లి జ్యోతి తెలిపారు. ఈ అవార్డును మంచిర్యాల లో ఫిబ్రవరి 4 వ తేదీ ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా జేసీఐ అధ్యక్షులు జేసీ అరుముల్ల రాజు చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఏచూరిని కలిసిన వైఎస్ షర్మిల



**టీ మీడియా, ఫిబ్రవరి 2,ఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా, విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీయాలని ఏపీసిసి చీఫ్ వైఎస్ షర్మిల సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిని కోరారు. ఈ మేరకు ఢిల్లీలోని సిపిఎం కేంద్ర కార్యాలయంలో ఏచూరిని కలిసిన ఆమె వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ నాయకులు తులసీరెడ్డి, తదితర నేతలు పాల్గొన్నారు. ప్రత్యేకహెూదా, విభజన హామీల గురించి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ను కూడా ఆమె కలిశారు.

## పెట్రోల్ బాంబ్‌తో వైన్ షాపుపై దాడి..



**టీ మీడియా, ఫిబ్రవరి 2,దర్శి :** తండ్రి మద్యం తాగి వచ్చి నానా ఇబ్బందులు పెడుతున్నారని ఓ కుమారుడి ఆవేశం కట్టతెచ్చుకుంది. మద్యం తాగొద్దని తండ్రికి, తన తండ్రికి మద్యం అమ్మొద్దని వైన్ షాపు యజమానికి ఎన్నో సార్లు చెప్పి చూశారు. అయినా సరే ఇద్దరూ వినలేదు. దీంతో వైన్ షాపునే తగలబెట్టాలనుకున్నారు. పెట్రోల్ కొని ప్యాకెట్‌లో పోసి వైన్ షాపుపై దాడి చేసి నిప్పంటించారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా దర్శిలో జరిగింది. దర్శికి చెందిన వంశీకఅష్ణ తన తండ్రి నిత్యం మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులను ఇబ్బందులు పెట్టడాన్ని తట్టుకోలేకపోయారు. ఇంటికి సమీపంలోని వైన్‌షాపు ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రి ఇలా మారడానికి దగ్గర్లో వైన్ షాపు ఉండటమేనని భావించారు. దీంతో ఆ వైన్ షాపుపై పెట్రోల్ ప్యాకెట్‌తో దాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన వైన్ షాప్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ దాడిలో వైన్ షాపులోని సామాగ్రి కాలిపోయింది. అయితే పెట్రోల్ దాడికి పాల్పడిన యువకుడు వంశీకఅష్ణపై వైన్ షాపు సిబ్బంది దాడి చేసి పోలీసులకు అప్పగించింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బచ్చన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో

## పిల్లల భవిష్యత్తుకు బరోసా కరువు



**టీ మీడియా, ఫిబ్రవరి 2, గోదావరిఖని :** నిర్మాణం పూర్తి గాని భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రాణాలతో చెలగాటమాడుతున్న బచ్చన్ అకాడమిక్ హైట్స్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే కఠిన చట్టపర చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల (సీసీఓ) క్రాంతి కుమార్ కు శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు కొంటు సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విద్యను కేవలం ఒక వ్యాపారంగా ఎంచుకొని విచ్చల విడిగా ఎటువంటి పూర్తి స్థాయిలో అనుమతులు పొందకుండా ఇక్కడి తల్లిదండ్రులను మాయమాటలతో మెప్పించి వారి యొక్క పిల్లల భవిష్యత్తుతో జీవితాలతో ఆటలాడుతున్నారని వారు తెలిపారు. ఎన్టీపీసీ కృష్ణ నగర్ లోని బచ్చన్ అకాడమిక్ హైట్స్ స్కూల్ యాజమాన్యం ఒక అడ్రస్ పేరుతో అనుమతులు తీసుకొని ఇదే ప్రాంతంలో, మల్కాపురంలో సింధూర కాలేజ్ పక్కన గల నూతనంగా నిర్మాణం అవుతున్న భవనంలో పాఠాలు బోధించడాన్నీ వారు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఒక విద్యా సంస్థ ప్రారంభించాలంటే పూర్తి స్థాయిలో ఎంఈఓ నుండి అన్ని అనుమతులు పొందిన తర్వాతనే పాఠశాల బోర్డులు ఏర్పాటు చేసి ప్రారంభించాలి. కానీ ఇక్కడ పాఠశాల యొక్క భవన నిర్మాణం (మల్కపూర్) లో పూర్తికాక ముందే గ్రౌండ్ ఫ్లోర్లో పాఠాలు చెబుతుండగానే మొదటి అంతస్తులో భవన నిర్మాణ పనులు ఏదేచ్చగా కొనసాగుతుండడం మండల విద్యాశాఖ అధికారుల తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారి సందర్భంగా అన్నారు. హంగులు ఆర్భాటాలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో మాయ చేస్తున్న ఇటువంటి కార్పొరేట్ పాఠశాలలపై వెంటనే తగు చర్యలు తీసుకొని వాటి అనుమతులు రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్కూలు యాజమాన్యంపై అదే విధంగా సంబంధిత అధికారులపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బీసీ కుల గణనను చేపట్టడం హర్షనీయం

### - బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాడూరు శ్రీమన్నారాయణ



**టీ మీడియా, ఫిబ్రవరి 2, పెద్దపల్లి :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబును శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పెద్దపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడూరు శ్రీమన్నారాయణ కలిసి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బీసీ కుల గణనతో బీసీ సమస్యల పరిష్కారానికి మార్గం సుగుణమైందని రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయించాలని శ్రీమన్నారాయణ కోరారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేయాలని మంత్రిని కోరినట్లు అలాగే విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో సత్వర న్యాయం జరగాలంటే కుల గణన ద్వారానే సంపూర్ణ సాధికారత లభిస్తుందని అన్నారు.

## రైతుకు ద్రోహం తెలంగాణకు మోదీ మోసం

### - ఎంపి వెంకటేష్ నేత



**టీ మీడియా, ఫిబ్రవరి 2, పెద్దపల్లి :** కృష్ణాజిల్లాలపై కేంద్ర పెత్తనాన్ని నిరసిస్తూ తెలంగాణ నీటి వాట హక్కులను కాపాడాలని కోరుతూ కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్ర శేఖవత్ కి సహచర బిఆర్ఎస్ పార్టీ ఎంపీల తో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు కేశవరావు, నామ నాగేశ్వరరావు, రంజిత్ రెడ్డి , సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## శివబాలకృష్ణ ఆస్తుల చిట్టా విప్పుతున్న ఏసీబీ



**టీ మీడియా, ఫిబ్రవరి 2, హైదరాబాద్:** మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ ఆస్తుల చిట్టా విప్పుతుంది ఏసీబీ. మూడో రోజు విచారణలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. శివబాలకృష్ణ భార్య బంధువు భరత్ పేరుపై 3 లాకర్‌లు గుర్తించారు. ఆ మూడు లాకర్‌లను ఇవాళ ఓపెన్ చేయనుంది ఏసీబీ. శివబాలకృష్ణ బినామీలకు 2 నెలల క్రితం హెూండాసిటీ కార్లను గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ విషయంపై ఏసీబీ లోతుగా విచారిస్తోంది. వాస్తవానికి కస్టడీలో మొదటి రోజు ఏసీబీ అధికారులకు శివబాలకృష్ణ సహకరించలేదు. దీంతో తమ దగ్గర ఉన్న ఆధారాలను శివబాలకృష్ణ ముందు ఉంచి ప్రశ్నలవర్షం కురిపించింది ఏసీబీ. దీంతో రెండో రోజు శివబాలకృష్ణ నోరు విప్పాడు. అధికారులు అడిగిన ప్రశ్నలకు కొద్దికొద్దిగా సమాధానాలు చెబుతున్నాడు. శివబాలకృష్ణ బినామీలపై ఉన్న ఆస్తుల గురించి ఆరాతీస్తోంది ఏసీబీ. రెండు ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులతో పాటు బినామీల పేరు మీద పెద్ద మొత్తంలో ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించారు. శివబాలకృష్ణ ఇంట్లో దొరికిన డాక్యుమెంట్లపై ఆరా తీస్తున్నారు. శివబాలకృష్ణకు చెందిన 8 బ్యాంకు లాకర్లు, ఆయన బినామీలు, పెట్టుబడులపై ఆరా తీస్తోంది ఏసీబీ. ఇల్లీగల్ లేఅవుట్ అనుమతులు, టెక్నికల్ అనుమతులు, రియల్ ఎస్టేట్ సంస్థలకి పర్మిషన్స్ వంటి వాటిపై ఆరా తీస్తోంది. శివబాలకృష్ణకు రెండు ప్రముఖ ఇన్ఫ్రా కంపెనీలతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించి వాటిపై ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. సత్య %ు% మూర్తితో ఉన్న లింక్స్ పై విచారిస్తోంది. శివ బాలకృష్ణ అవినీతిలో మరో కోణంపై అధికారులు కూపీ లాగుతున్నారు. ఈయన అవినీతి వెనక ఐ ఎ ఎస్ అధికారి పాత్ర ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తోంది. దీనికి సంబంధించి వివరాలు సేకరించే పనిలో పడ్డారు దర్యాప్తు సంస్థ అధికారులు.

## విదేశాల్లో చదువులకు వెళ్లి

### -ప్రాణాలు కోల్పోతున్న భారతీయులు

### -ఆందోళన కలిగిస్తున్న గణాంకాలు

### -ఎంపీ గల్లా జయదేవ్ ప్రశ్నకుమంత్రి సమాధానం



**టీ మీడియా, ఫిబ్రవరి 2, ఢిల్లీ:** విదేశీ వ్యవహారాల శాఖ మంద్రి డా. సుబ్రహ్మణ్యం జైశంకర్ సమాధానమిస్తూ ఈ విషయం వెల్లడించారు. విదేశాల్లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల సంక్షేమం తమ మొట్టమొదటి ప్రాధాన్యతగా పెట్టుకున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. విదేశీ యూనివర్సిటీల్లో చదువుకునే భారత విద్యార్థులను సమీప భారత రాయబార కార్యాలయాలు (ఎంబసీలు, కాన్సులేట్ల)లో రిజిస్టర్ చేసుకోవాలని విద్యార్థులందరినీ సూచిస్తున్నట్టు చెప్పారు. తద్వారా రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులతో భారత రాయబార కార్యాలయం తరచుగా సంప్రదిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటుందని చెప్పారు. అలాగే అక్కడి యూనివర్సిటీల యాజమాన్యం, అక్కడి భారతీయ సమూహాలను ఎంబసీ ఉన్నతాధికారులు తరచుగా కలుస్తున్నారని, విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల గురించి అడిగి తెలుసుకుంటున్నారని వివరించారు. అలాగే స్థానిక ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి అవసరమైన సహాయ సహకారాలు కూడా అందజేస్తున్నట్టు వెల్లడించారు. అలాగే విద్యార్థుల తమ సమస్యలు చెప్పుకునేందుకు ఒక కాల్ సెంటర్‌తో పాటు %హీూణాూణ% పేరుతో ఒక పోర్టల్ కూడా ఏర్పాటు చేసినట్టు వివరించారు. విద్యార్థులు ఫోన్ కాల్, ఈ-మెయిల్, సోషల్ మీడియా లేదా నేరుగా వాక్-ఇన్ విధానాల్లో సంప్రదించి తమ సమస్యల గురించి ప్రస్తావించవచ్చని తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక యూనివర్సిటీ యాజమాన్యాలు, ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. దీంతోపాటు విద్యార్థులు చదువుకుంటున్న దేశాల్లో సంక్షోభాలు, విపత్తులు, యుద్ధాలు సంభవించినప్పుడు వారిని భారత్‌కు తీసుకొచ్చేందుకు ఎయిర్‌లిఫ్ట్ రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టినట్టు విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ గంగ, ఆపరేషన్ అజయ్ వంటి ఈ మధ్యకాలంలో చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ల గురించి ఆయన ప్రస్తావించారు. గత మూడేళ్లలో మొత్తం 23,906 మంది భారతీయ విద్యార్థులను సంక్షోభంలో ఉన్న విదేశాల నుంచి వెనక్కి తీసుకొచ్చామని చెప్పారు. వివిధ కారణాలతో విదేశాల్లో మృతి చెందిన విద్యార్థుల గణాంకాలను కూడా ఆయన ప్రస్తావించారు.

2018 నుంచి ఇప్పటి వరకు విదేశాల్లో చదువుకుంటున్న 403 మంది భారత విద్యార్థులు మృతి చెందారు. అత్యధిక మరణాలు కెనడా లో 91మంది మృత్యువాత పడ్డారు. ఇక, యూకేలో 48 మంది, రష్యాలో 40మంది, అమెరికాలో 36మంది, ఆస్ట్రేలియాలో 35 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా అమెరికాలోని ఓహియో రాష్ట్రం సిన్సినాటిలో శ్రేయాస్ రెడ్డి అనే విద్యార్థి అనుమానాస్పద స్థితిలో చనిపోయి కనిపించాడు. ఈ ఘటనపై న్యూయార్క్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయం వెంటనే స్పందించి స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో పాటు విద్యార్థి తల్లిదండ్రులతో సంప్రదింపులు జరుపుతోంది. మృతి ఘటనపై పోలీసుల దర్యాప్తు కూడా కొనసాగుతోంది.

## ముఖ్యమంత్రిగా చంపాయ్ సోరెన్ ప్రమాణ స్వీకారం

### వేగంగా మారుతున్న జార్జండ్ రాజకీయాలు.



**టీ మీడియా, ఫిబ్రవరి 2, రాంచీ :** జార్జండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 'టైగర్ ఆఫ్ జార్జండ్'గా ప్రసిద్ధి చెందిన చంపాయ్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. శిబు సోరెన్ ఆశీర్వాదం తీసుకున్న అనంతరం రాజ్‌భవన్‌కు చేరుకున్న ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం సాయంత్రమే చంపాయ్ సోరెన్ ప్రమాణ స్వీకారానికి మార్గం సుగమమైంది. పలువురు ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి గవర్నర్‌ను కలిశారు. దీని తరువాత, జార్జండ్ గవర్నర్ సీపీ రాధా కృష్ణన్ చంపాయ్ సోరెన్‌ను ముఖ్యమంత్రి పదవికి నామినేట్ చేసి, ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. జార్జండ్ ముఖ్యమంత్రిగా చంపాయ్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. హేమంత్ సోరెన్ అరెస్ట్, రాజీనామా కారణంగా జార్జండ్ సీఎం పదవి ఖాళీ అయిన సంగతి తెలిసిందే..! జార్జండ్‌లో మంత్రిగా ఆర్జేడీ నేత ససత్యానంద భోక్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఛత్ర స్థానం నుంచి గెలుపొందిన ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రి అయ్యారు. కాంగ్రెస్ నేత అలంగీర్ ఆలం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అతను పాకూర్ స్థానం నుండి 4 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. జార్జండ్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. కొత్త ప్రభుత్వ కొలువుదీరిన 10 రోజుల్లోగా అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకోవాలని ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్‌ను గవర్నర్ ఆదేశించారు. దీంతో 81 మంది ఎమ్మెల్యేలు ఉన్న జార్జండ్ శాసనసభలో జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ కూటమికి 48 మంది సభ్యుల బలం ఉంది. బలపరీక్ష నేపథ్యంలో సంకీర్ణ కూటమి తమ సభ్యులను కాపాడుకునేందుకు సిద్ధమైంది. కొంతమంది ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకు కోసం హైదరాబాద్ సిటీలో మూడు హెూటల్స్‌ను బుక్ చేసింది కాంగ్రెస్ పార్టీ. షామీర్ పేట్‌లోని లియోనియా, బంజారాహిల్స్ తాజ్ కృష్ణ, గచ్చిబౌలి ఎలా హెూటల్స్‌ను సిద్ధం చేశారు. జార్జండ్ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ ప్రమాణ స్వీకారం తర్వాత 39 మంది ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు బయలుదేరారు. జేవీవీ, కాంగ్రెస్, RJD ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. చాలా మంది ఎమ్మెల్యేలు బస్సులో విమానాశ్రయానికి చేరుకున్నారు. ఫిబ్రవరి 5న చంపాయ్ సోరెన్ అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకోనున్నారు. అదే రోజున హైదరాబాద్ నుంచి ఎమ్మెల్యేలను రాంచీకి పిలిపించుకోవచ్చని తెలుస్తోంది. బస్సులో హేమంత్ సోరెన్ సోదరుడు బసంత్ సోరెన్ కూడా ఉన్నాడు. గత రెండు రోజులుగా జార్జండ్ రాజకీయాలు అనూహ్యంగా మారిపోయాయి. జనవరి 31న హేమంత్‌ను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని సుదీర్ఘంగా విచారించారు. ఆ వెంటనే ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం.. కొత్త ముఖ్యమంత్రిగా చంపయిని ఎన్నుకోవడం, ఆ తర్వాత హేమంత్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేయడం చకాచకా జరిగిపోయాయి. మరోవైపు శుక్రవారం తెల్లవారుజామున హేమంత్ సోరెన్ కేసును విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ముందుగా హైకోర్టుకు వెళ్లి ఉండాల్సిందని హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టు తెలిపింది. ఇది కాకుండా అందరి చూపు జార?ండ్‌లోని పీఎంఎల్ఏ కోర్టుపైనే ఉంది.

## నాణ్యమైన విద్యనందించాలి

### -మంత్రి పొన్నం ప్రభాకర్



**టీ మీడియా, ఫిబ్రవరి 2,మెదక్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మెదక్ జిల్లా తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ లో ఉన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ లో 640 మంది విద్యార్థులు చదువుతున్నారు.. పాఠశాల ఆవరణ శుభ్రంగా లేకపోవడం, విద్యార్థుల హాస్టల్ వసతి క్లాస్ రూం గదులు ఒకే రూంలో ఉండడంతో అధికారులను పిలిపించి మాట్లాడారు.. ఆర్డీవో జయ చందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దిన్, తహశిల్దార్ విజయలక్ష్మిలను పిలిపించి స్కూల్ సమస్యలపై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. స్కూల్ లో వాటర్ ప్లాంట్ మరమత్తుల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రూ. 50వేలను పాఠశాల సిబ్బందికి అందించారు. స్కూల్ లో కాంపౌండ్ లేకపోవడంతో కుక్కలు వస్తున్నాయని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.. విద్యార్థులు కొంత మంది చెట్ల కింద చదువుతుండడంపై ఆరాతీశారు%ెూ% వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశంతో పాటు రెసిడెన్షియల్ స్కూల్స్ కమిషనర్ రమణబాబుతో, మెదక్ కలెక్టర్ రాజర్షి షా తో ఫోన్ లో మాట్లాడారు. స్కూల్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ లో విద్యార్థులకు బెడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకి ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూల్లో ప్లే గ్రౌండ్ లో ఆట వస్తువులతో పాటు ఓపెన్ జిమ్, పాఠశాల ఆవరణ సానిటేషన్ పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దిన్ ను ఆదేశించారు. స్కూలుకు కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు.. డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ దృష్టి సాధించాలని మంత్రి ఆదేశించారు. స్కూల్లో ప్రతి తరగతి గది తిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల సిబ్బంది సైతం విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి.. విద్యార్థులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన సిబ్బందితో పాటు వాచ్ మెన్ లను సన్మానించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తుప్రాన్ ఆర్డీవో జయ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దిన్, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి డిటిసిపి లేఅవుట్ సావిర గ్రీన్ సిటీ

### - సంస్థ చైర్మన్ మైదం నాగేశ్వర్



**టీ మీడియా, ఫిబ్రవరి 2, పెద్దపల్లి :** పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సావిరా ప్రాజెక్ట్స్ మొదటి లక్ష్మమని సంస్థ చైర్మన్ మైదం నాగేశ్వర్ అన్నారు. మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలో మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారి అనుకొని నిర్మిస్తున్న సావిర గ్రీన్ సిటీ బ్రోచర్ నీ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ దేశంలోనే మెట్రో సిటీగా పేరుగాంచిన బెంగుళూరు నగరంలో విజయవంతంగా డిటిసిపి అపువల్ తో, వినియోగదారులకు వెంచర్లను నిర్మించి అందించిన అనుభవం సావీర సొంతమని, అదే అనుభవంతో పెద్దపల్లి జిల్లాలో సావిరా ప్రాజెక్ట్స్ మొదటి వెంచర్ సావేరా గ్రీన్ సిటీ పేరుతో డీటీసీపీ అప్రూవ్, రేరా అనుమతులతో 6.5 ఏకరాలలో నిర్మింస్తున్నట్లు తెలిపారు.

## స్కాంను చేదించిన ఏపీ పోలీసులు.

### -650 సెల్ ఫోన్‌లను రికవరీ




**టీ మీడియా, ఫిబ్రవరి 2, కడప:** ఈ కాలంలో చిన్నవారి నుంచి పెద్దవారి దాకా అత్యవసర వస్తువులలో ఒకటిగా మారిపోయింది సెల్ ఫోన్. ఒక్క క్షణం సెల్ ఫోన్ లేకపోతే ఏదో పోగొట్టుకున్న ఫీలింగ్ ఉంటుంది. అన్నం తినకపోయినా బాధ లేదు గాని సెల్ ఫోన్ లేకుండా మాత్రం బతకలేకపోతున్నారు. అలాంటిది కొనుక్కున్న ఫోన్లు పోతే ఆ బాధ అంతా కాదు. కాంటాక్ట్స్, ఫొటోస్పోతాయి. వీటితోపాటుఎన్నోలఏళ్లుగాభద్రపరుచుకున్న జ్ఞాపకాలన్నీ పోతాయి. ఒకప్పుడు పోగొట్టుకున్న ఫోన్ దొరకాలంటే ఇక దానిపై ఆశలు వదులుకోవాల్సిందే. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదు. పోలీసులు వినియోగిస్తున్న ఆధునాతన టెక్నాలజీ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసి వినియోగదారులకు అందజేస్తున్నారు. అందులో భాగంగానే ఈరోజు కడప జిల్లా పోలీసులు దాదాపు రెండు కోట్ల రూపాయల విలువచేసే 650 సెల్ ఫోన్?లను రికవరీ చేసి పోగొట్టుకున్న వారికి అందజేశారు. ఈ సందర్భంగా కడప ఎస్పీ సిద్ధార్థ కౌశల్ మాట్లాడుతూ స్పెషల్ మొబైల్ మేళా నిర్వహించామని, ఇందుకోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఐఆర్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా ప్రజలు పోగొట్టుకున్న మొబైల్స్ తిరిగి పొందవచ్చని ఆయన తెలిపారు. ఏపీలోని జిల్లాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో కూడా రికవరీ చేసామని వెల్లడించారు. గత ఆరు నెలల కింద నుంచి చోరీకి గురై, పోగొట్టుకున్న మొబైల్స్ ఫోన్‌లను పోలీస్ ఐటీ సెల్ విభాగం ప్రత్యేకంగా దృష్టి సారించి వాటిని రికవరీ చేశారన్నారు. ఆ మొబైల్ ఫోన్లను కడప పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ చేతుల మీదుగా సంబంధిత బాధితులకు అందజేశారు. గతంలో కూడా ఇదే విధంగా 630 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి వినియోగదారులకు అందజేశామని ఎస్పీ తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తప్పకుండా వాటిని రికవరీ చేసి ఇస్తామని ఎస్పీ వివరించారు. అయితే మొబైల్ ఫోన్లు దుకాణాల్లో కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదులు తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థుల ఎంపిక



**టీ మీడియా, ఫిబ్రవరి 2, పెద్దపల్లి :** జనవరి 14న గోదావరిఖని లోని డిగ్రీ, పీజీ కళాశాలలో జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల ఫిబ్రవరి 3 మరియు 4 వ తేదీన మెదక్ జిల్లా తూప్రాన్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు ఫర్హా, శ్రేష్టఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీంఖాన్ విద్యార్థులను అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బాక్సర్ విజేందర్ సింగ్



**టీ మీడియా, ఫిబ్రవరి 2, హైదరాబాద్:** ప్రముఖ బాక్సర్ విజేందర్ సింగ్ శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో కలిశాడు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో విజేందర్ బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నాడు. 2009 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో, 2010 కామన్వెల్త్ గేమ్స్‌లలోనూ కాంస్య పతకాలు గెలుచుకున్నాడు. విజేందర్ సింగ్ రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరి 2019 లోక్ సభ ఎన్నికల్లో దక్షిణ ఢిల్లీ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయాడు. దక్షిణ ఢిల్లీ నుంచి బీజేపీ గెలవగా, రెండో స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ నిలిచింది. విజేందర్ సింగ్ మూడో స్థానంలో నిలిచాడు.

## అవిశ్వసం పై ఉత్తర్వులు జారీచేసిన ముజమ్మిలు ఖను


PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, PEDDAPALLI

Present: Muzammil Khan, I.A.S.,

Procs.No. C7/1664/2023 Dated: 01.02.2024

Sub:- Telangana Municipalities Act, 2019 - Manthani Municipal Council - Motion of No Confidence filed by the members of Municipal Council against Sri. Arepalli Kumar, Vice Chairman, Municipal Council, Manthani - Form II notice issued - Appointment of Revenue Divisional Officer, Manthani as Presiding Officer - Orders- Issued.

Read:- 1. Telangana Municipalities Act 2019 (Act No. 11 of 2019).
2. Form-I notice of no confidence motion given by Smt. Gunda Vijayalaxmi and other (09) Councilors of Municipal Council, Manthani, dt. 01.02.2024.
3. Lr.No. G1/189/2024, Dt. 01.02.2024 from the Commissioner, Manthani Municipality.

***

ORDER:-

In the reference 2nd read above, Smt. Gunda Vijayalaxmi and others (08) Ward Councillors/Members of Municipal Council, Manthani have submitted a written notice of intention to move the motion in form-I against Sri. Arepalli Kumar, Vice Chairman, Municipal Council, Manthani U/s 37 of Telangana Municipalities Act, 2019. The sanctioned strength of the Municipal Council is (13) and the number of Ex. Officio member is (01).

2. Subsequently, the Commissioner, Manthani Municipality has been directed to verify the signatures of the members who have signed Form-I with reference to the signatures of the members available in municipal records. Vide reference 3rd read above, the Commissioner, Manthani Municipality has reported that the signatures of the members signed on Form-I have been verified with the reference to the municipal records i.e. attendance register of the Councilors and the same are found to be correct and confirmed the same.

3. Therefore, for consideration of the said motion of no confidence against the Vice Chairman, Manthani Municipal Council, the Revenue Divisional Officer, Manthani is hereby appointed as Presiding Officer to conduct the meeting on 16.02.2024 at 12.00 Noon at the office of the Municipal Council, Manthani as per the procedure laid down in the Act and report compliance to the undersigned as per The Andhra Pradesh Municipalities (Motion of No Confidence in Chairperson / Vice Chairperson) Rules, 2008" issued vide G.O.Ms. No. 835, MA & UD (Elec.II) Dept., dated: 03.12.2008.

District Collector, Peddapalli

To
The Revenue Divisional Officer, Manthani
The Commissioner, Manthani Municipality.
Copy to:
All the Councilors / Members of Municipal Council, Manthani (through the Commissioner, Manthani Municipality)
CC to Collector/Additional Collector (LB).

**టీ మీడియా, ఫిబ్రవరి 2, మంథని :** మంథని మున్సిపాలిటీ అవిశ్వాసం పై ఫిబ్రవరి16న ప్రత్యేక సమావేశం ఉత్తర్వులు జారీ చేసిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమావేశం ప్రిసైడింగ్ అధికారిగా మంథని ఆర్.డి.ఓ నియామకం. వివరాల్లోకి వెళితే.. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ మరియు వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ లపై నిన్న మెజారిటీ కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాసం నోటీసుపై ఈనెల 16 శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు. అందుకు గాను మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి గారిని ప్రిసైడింగ్ అధికారిగా నియమించినట్టు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ ముజమ్మిల్ ఖాన్ గారు ప్రొసీడింగ్ జారీచేశారు. ఈ మేరకు మంథని మున్సిపల్ పాలక వర్గానికి నోటీసులు అందించే విధంగా మంథని మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. మల్లికార్జున స్వామి గారికి జిల్లా అధికారులు సమావేశం నోటీసు ప్రతులు అందించారు.

కాగా పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ భార్య మంథని మున్సిపల్ చైర్మన్ పై సొంత బిఆర్ఎస్ పార్టీ వారు 7గురు కాంగ్రెస్ పార్టీలో చేరి,విశ్వాసం కోల్పోయిన చైర్మన్ పై అవిశ్వాసం పెట్టడం.. మున్సిపల్ చట్టం ప్రకారం వెనువెంటనే 15 రోజుల వాయిదాలో ప్రత్యేక సమావేశం పై నోటీసులు జారీ కావడం పెద్దపల్లి జిల్లాలో సంచలనం సృష్టిస్తోండగా...ఈ వార్త జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది ఏదిఏమైనా ఓవైపు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గట్టు దంపతుల హత్య జరిగిన ఫిబ్రవరి17-కు ఒకరోజు ముందుగానే జంట హత్యలపై పలు ఆరోపణలు ఎదుర్కొన్న పుట్ట దంపతులలో ఒకరైన మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజపై పెట్టిన అవిశ్వాసంపై ఫిబ్రవరి16న ప్రత్యేక సమావేశం జరుగనుండగా... మరోవైపు ఫిబ్రవరి16 శుక్రవారం “రథ సప్తమి” రోజునే మంథని 'మున్సిపల్ రథం' దిగే పరిస్థితి పుట్ట శైలజ కు రావడం మాత్రం చేసుకున్న కర్మ ఫలితం అని పలువురు చెప్పుకోవడం కొసమెరుపు. మీ ఇనుముల సతీష్,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఉపసర్పంచ్